క్లుప్తంగా

ముంపు సమస్య పరిష్కారానికి చర్యలు

పాలకోడేరు: మోగల్లు జగనన్న కాలనీలో ముంపు సమస్యను పరిష్కరించేందుకు రూ.3.60 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేశామని పంచాయతీ కార్యదర్శి కనుమూరి వెంకటరాజు తెలిపారు. గత కొంతకాలంగా జగనన్న కాలనీకి సమీపంలో ఉన్న మురుగు డ్రెయిన్ పూడుకుపోవడంతో కాలనీ ముంపునకు గురవుతోంది. దీంతో తాము ఇబ్బందులు పడుతున్నామంటూ స్థానిక మహిళలు రోడ్డుపై బైఠాయించారు. అదే దారిలో వెళ్తున్న ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్‌ను ఆపి తమ సమస్యను వివరించారు. స్పందించిన ఆయన జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం రెవెన్యూ, పంచాయతీ రాజ్, డ్రెయినేజీ శాఖ అధికారులు కాలనీని పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

కేసుల రాజీకి కృషి చేయాలి

భీమవరం: వచ్చేనెల 9వ తేదీన జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ క్రిమినల్ కేసులు రాజీ చేసే దిశగా పోలీసులు కృషి చేయాలని భీమవరం 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.సురేష్‌బాబు సూచించారు. గురువారం జడ్జి ఛాంబర్‌లో భీమవరం, ఆకివీడు, కాళ్ల, పాలకోడేరు, వీరవాసరం పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసుల్లోని ఇరుపక్షాల కక్షిదారులను సమన్వయ చేసి లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశాన్ని వివరించాలని, అలాగే లోక్‌అదాలత్‌పై అవగాహన కల్పించేందుకు మారుమూల గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. క్రిమినల్ కేసులతో పాటు సివిల్ తగాదాలు, చెక్ బౌన్స్, మనోవర్తి కేసులు కూడా రాజీ చేసుకోవచ్చనని సురేష్‌బాబు వివరించారు. సమావేశంలో భీమవరం రూరల్, ఆకివీడు, పాలకోడేరు, వీరవాసరం ఎస్సైలు వై.సత్యకృష్ణ, కేవీ సత్యనారాయణ, ఎస్.శ్రీనివాసరావు, పి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలకు విష్ణు విద్యార్థుల ఎంపిక

భీమవరం: ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు వీఆర్ సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన జేఎన్‌టీయూకే ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీల్లో భీమవరం విష్ణు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు ముగ్గురు ఎంపికయ్యారని కళాశాల పీడీ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఎం.శివ రోహిత్, ఎస్.అమన్ సంతోష్, బీహెచ్ వెంకటేశ్వర నాయక్ ఎంపికైనట్లు చెప్పారు. వీరు డిసెంబర్ మొదటి వారంలో కేరళలో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ దశిక సూర్యనారాయణ, అధ్యాపకులు అభినందించారు.

విలేజ్ హెల్త్ క్లినిక్‌ను పరిశీలించిన కేంద్ర బృందం


మందుల నాణ్యతపై ఆరా తీస్తున్న డాక్టర్ బిందు

భీమవరం అర్బన్: భీమవరం మండలం వెంప గ్రామంలోని విలేజ్ హెల్త్ క్లినిక్‌ను గురువారం డాక్టర్ బిందు నేతృత్వంలో నేషనల్ క్వాలిటీ ఏచిరెన్స్ (ఎన్ క్యూఏ) వైద్య బృందం పరిశీలించారు. హెల్త్ సెంటర్‌లో రోగులకు అందిస్తున్న వైద్యం, వైద్య పరికరాల పరిశీలన, మందులు నాణ్యత, రోజువారీ వచ్చే రోగుల సంఖ్య, వైద్య సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. ఈ వైద్య బృందంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ హెల్త్ సర్వీస్ డాక్టర్ అహ్మద్ ఖురేషీ, జిల్లా క్వాలిటీ మెడికల్ అధికారిణి తోటే అనిత, పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ దయమ్మ ఉన్నారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలోని ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాల అమలు సాధ్యమని, పేదలు ఆర్థికపరమైన లబ్ధి పొందాలంటే రాష్ట్రానికి మళ్లీ సీఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రావాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. గురువారం మండలంలోని పీవీఎల్ స్వగ్రామం యండగండిలో సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి ఆధ్వర్యాన నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సంక్షేమ పథకాల వివరాలను తెలిపే డిస్‌ప్లే బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నర్సింహరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో నీతి, నిజాయితీ కొనసాగాలన్నా, ప్రతి నిరుపేద అర్హతే కొలమానంగా సంక్షేమ పథకాలు అందుకోవాలన్నా జగనే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. ఓటు వేసి ఆయన రుణం తీర్చుకునేందుకు నియోజకవర్గ ప్రజలంతా సిద్ధంగా ఉన్నారన్నారు. కులాల పేరు చెప్పి ప్రజలను రెచ్చగొడుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లకు బుద్ధి చెప్పేందుకు ప్రజలంతా ఎదురుచూస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాణరాజు, పార్టీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, కరిమెరక శివనాగరాజు, వైస్ ఎంపీపీ దత్తాల సుజాతరాణి, వేణు, ప్రసంగి, టోని, లక్ష్మణరావు, సూరమ్మ, పార్టీ గ్రామ అధ్యక్షుడు టమటమల గోపాలకృష్ణ మూర్తి, జి.సుందర్ కుమార్, తాడి భాగ్యరాజు, వార్డు సభ్యులు తవుడు రమాపతి, జంగం మహాలక్ష్మి, ఇస్సాకు తదితరులు పాల్గొన్నారు.

దమ్మున్న నాయకుడు సీఎం జగన్

కాళ్ల: ప్రజలకు మేలు జరిగితేనే ఓటు వేయమనే చెప్పే దమ్మున్న నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. మండలంలోని బొండాడ గ్రామంలో సర్పంచ్ మన్నే వరలక్ష్మి ఆధ్వర్యాన 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ముందుగా గ్రామంలో నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలిపే డిజిటల్ బోర్డును ఆయన ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పీవీఎల్ మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో ఆంధ్ర రాష్ట్రం ముందుందన్నారు. నేడు రాష్ట్రంలో ప్రతి కుటుంబం సంక్షేమ పథకాలు పొందగలుగుతుందంటే ఆ ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దేనని చెప్పారు. చంద్రబాబు నాయుడు పాలనలో ఏనాడైనా ప్రజలకు ఇన్ని సంక్షేమ పథకాలు అందించారాని ప్రజలు ఆలోచించాలన్నారు. మరలా ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఉంటేనే అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందుతాయని చెప్పారు. ఎన్నికలు దగ్గర పడటంతో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ అబద్ధపు హామీలతో ప్రజలను మోసగించేందుకు మరలా మీ ముందుకు వస్తున్నారని, దీనిని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఎవరైతే మేలు చేస్తున్నారో వారికి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మన్నే వరలక్ష్మి నాగరాజు, జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ఎంపీపీ పెన్మెత్స శిరీష విశ్వనాథరాజు, వైస్ ఎంపీపీ మన్నే శ్రీనివాస్, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు, కందుల హనుమ, పెనుమత్స రంగరాజు ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎంవీ భాస్కరరావు, బొండాడ పేట సర్పంచ్ గోళ్ళ వెంకట సత్యనారాయణ, పెన్మెత్స రంగరాజు, కట్టా సుబ్బయ్య, మన్నే సోమేశ్వరరావు, గంగుల విశ్వేశ్వరరావు, మేకా వెంకన్నబాబు, కట్టా వెంకట్రావు, మందపాటి రవి, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, మహిళలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ మళ్లీ కావాలి

ఆకివీడు: తమకు అండగా ఉన్న అన్న జగనన్నే సీఎంగా మళ్లీ మళ్లీ కావాలని ప్రజలు కోరుకుంటున్నట్లు జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) చెప్పారు. మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమం గురువారం జరిగింది. సచివాలయ ఆవరణలో డిజిటల్ బోర్డును, ప్రధాన సెంటర్‌లో వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో యండగండి శ్రీను మాట్లాడుతూ తలుపు తట్టి, గడప గడపకూ పథకాలను అందజేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనను ప్రజలు మళ్లీ మళ్లీ కోరుకుంటున్నారని చెప్పారు. మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య మాట్లాడుతూ వ్యవసాయం దండగ అని చెప్పిన చంద్రబాబుకు వ్యవసాయం పండుగ అని రైతులు చెప్పుకునేలా పరిపాలనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కొనసాగిస్తున్నారని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన సర్పంచ్ నందమూరి ప్రకాశం మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్లలో గ్రామంలో రూ.24,96,30,798లు అభివృద్ధి, సంక్షేమ పథకాలకు వెచ్చించినట్లు చెప్పారు. త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అన్యం కృష్ణ, జేసీఎస్ కన్వీనర్ పుప్పాల పండు, మండల బూత్ కన్వీనర్ అంబటి రమేష్, సొసైటీ మాజీ చైర్మన్ దాట్ల చిట్టి సుబ్బరాజు, పార్టీ నాయకులు మంతెన సునీల్ వర్మ, ఎస్కే హుస్సేన్, గ్రామ కమిటీ కన్వీనర్ మంతెన సీతారామరాజు(సుఖి), వైస్ ఎంపీపీ సైదాల సూర్యనారాయణ, ఉప సర్పంచ్ ఆచార్యులు, కేశిరెడ్డి దిలీప్, ఎరిచర్ల గ్లాడ్‌సన్, కురెళ్ల పొలు, అద్దంకి ప్రసాద్, కార్యదర్శి శ్రీనివాస్, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు సీఎం జగన్

భీమవరం అర్బన్: ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలను అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రజలు పెద్ద కొడుకు వలె భావిస్తున్నారని ఎంపీపీ సంఘం జిల్లా అధ్యక్షుడు పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలం దెయ్యాలతిప్ప గ్రామంలో గురువారం ఏఎంసీ మాజీ చైర్మన్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ నరసింహరాజు మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లలో సంక్షేమ పథకాలు, అభివృద్ధిలోనూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు సుమారు 500పైగా సేవలను అందిస్తున్నారన్నారు. ప్రతి 50 కుటుంబాలకు వలంటీర్‌ను నియమించి సంక్షేమ పథకాలలో అవినీతి, అక్రమాలకు తావు లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్, పార్టీ మండల కన్వీనర్ తిరుమాని ఏడుకొండలు మాట్లాడారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, సర్పంచ్‌లు తిరుమాని శ్రీనివాస్, అల్లూరి శ్రీహరిరాజు, ఎంపీటీసీ రామాని పండు, ఏఎంసీ డైరెక్టర్ బొమ్మిడి బాబు రాజేంద్రప్రసాద్, సంధి యోహాన్, నల్లగంగుల జ్ఞానరాజు, అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కొప్పర్తి సత్యనారాయణ, కొట్టి కుటుంబరావు, నాగిడి నారాయణ స్వామి, కోళ్ల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రాభివృద్ధి

వీరవాసరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్రాభివృద్ధి జరిగిందని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగ మల్లేశ్వరరావు అన్నారు. వీరవాసరం 3 గ్రామ సచివాలయంలో గురువారం జరిగిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నాలుగున్నరేళ్లలో పరిపాలనా సంస్కరణలు, వినూత్న కార్యక్రమాల ద్వారా దేశమంతా ప్రశంసించేలా ఏపీ అభివృద్ధి సాధించిందని అన్నారు. సచివాలయ పరిధిలో జరిగిన సుమారు రూ.23 కోట్లకు సంబంధించి అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే బోర్డును ప్రదర్శించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ చికిలే మంగతాయారు, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్, పార్టీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, కొలుపూరి గౌరి, నూకల కనకారావు, వీరవల్లి కనక ఉషారాణి, బోను జోత్స్నా దేవి, మతల కాశి, యర్రంశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భీమవరం 25వ వార్డులో..

భీమవరం(ప్రకాశం చౌక్): పట్టణంలోని 25వ వార్డులో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పార్టీ నాయకులు వార్డులో ర్యాలీ చేపట్టి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఇంటింటికి వెళ్లి రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలో ప్రజలకు వివరించారు. అనంతరం జరిగిన సభలో పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పాలన నూటికి నూరు శాతం అందించారన్నారు. పేదల కోసం లక్షల కోట్లు ఖర్చు చేసి వారిని అన్నింటా అభివృద్ధి చేశారన్నారు. అందుకే మళ్లీ రాష్ట్రానికి జగన్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరు ఉమాబాల, కామన నాగేశ్వరరావు, కోడే యుగంధర్, గంటా సుందర్ కుమార్, కందికట్ల ఎడ్వర్డ్, పాలపర్తి జోనా, మానేపల్లి నాగేశ్వరరావు, నల్లం రాంబాబు, జక్రి, జట్ల రాంబాబు, చెల్లబోయిన సూర్యప్రకాష్, మద్దుల కరుణాకర్, ఇంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


ఉండి: యండగండిలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు


భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం 25వ వార్డులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

అభివృద్ధికి చిరునామా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం

పాలకోడేరు: అభివృద్ధికి చిరునామా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అని, అందుకే జగనన్న రాష్ట్రానికి అవసరమని పార్టీ పాలకోడేరు మండల అధ్యక్షురాలు కటిక శ్రీదేవి అన్నారు. 'ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమాన్ని కోరుకొల్లులో గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడారు. గ్రామంలో గత నాలుగున్నరేళ్లలో రూ.34.60 కోట్ల అభివృద్ధి జరిగిందని, ఇది రికార్డ్ బ్రేక్ అని ఆమె చెప్పారు. ఎన్నికల ముందు జగనన్న ఇచ్చిన వాగ్దానం మేరకు పార్టీ చూడకుండా, కులం చూడకుండా, అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నదేనని నొక్కి చెప్పారు. అందుకే రాష్ట్రానికి జగనన్న కావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తంగెళ్ల మంజుల, గొట్టుముక్కల తిరుపతిరాజు, పాలా రాధాకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శ్యామ్, వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ వనజ, సచివాలయ కార్యదర్శి సాయి, డిజిటల్ అసిస్టెంట్ రామాంజనేయులు, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, వలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ఆకివీడు: చెరుకుమిల్లి ప్రధాన సెంటర్‌లో వైఎస్సార్ సీపీ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ వెంకట్రాజు


భీమవరం అర్బన్: భీమవరం మండలం దెయ్యాల తిప్పలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు


వీరవాసరం: వీరవాసరంలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు


కాళ్ల: బొండాడ గ్రామంలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్


పాలకోడేరు: కోరుకొల్లులో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గృహ నిర్మాణాలు త్వరితగతిన చేపట్టాలి

భీమవరం(ప్రకాశం చౌక్): ఇళ్ల స్థలాలు, పట్టాలు పొందిన లబ్ధిదారులు వేగవంతంగా గృహ నిర్మాణాలు పూర్తిచేసి సొంతింటి కలను నిజం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం, వీరవాసరం మండలాలకు చెందిన 52 మంది లబ్ధిదారులకు గురువారం భీమవరం మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఇళ్ల స్థల పట్టాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 30 లక్షల మంది పేదల సొంతింటి కలను నిజం చేసిన ఘనత సాధించారన్నారు. అలాగే అసైన్డ్ భూములు, ఇనాం భూములు, ఎస్సీ కార్పొరేషన్ భూములకు వర్తిస్తున్న 22ఎ నిబంధనలను తొలగించినట్లు చెప్పారు. కార్యక్రమంలో భీమవరం ఆర్డీవో శ్రీనివాసులు రాజు, మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల, తహసీల్దార్లు ఎం.సుందరరాజు, వై.రవికుమార్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, కొమరాడ సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ మద్దాల రమణ తదితరులు పాల్గొన్నారు.


లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను అందజేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, ఆర్డీవో

నిబద్ధతకు మారు పేరు కఠారి సోదరులు

ఆకివీడు: నిజాయితీకి, నిబద్ధతకు మారు పేరుగా కఠారి సోదరులు నిలిచారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు కొనియాడారు. మండలంలోని పెద కాపవరం గ్రామం కఠారి ఎస్టేట్‌లో గురువారం జరిగిన సీనియర్ రాజకీయ నాయకులు స్వర్గీయ కఠారి ప్రభాకరరావు, మాజీ సర్పంచ్ కఠారి పానకాలరావు విగ్రహాల ఆవిష్కరణలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ రాజకీయ వేత్తగా కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిన ప్రభాకరరావు ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యేగా కూడా పోటీ చేశారని చెప్పారు. సర్పంచ్‌గా పనిచేసిన పానకాలరావు గ్రామాభివృద్ధికి కృషి చేశారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను), ఎంపీపీ కఠారి జయలక్ష్మి, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, మాజీ జెడ్పీటీసీ ముత్యాల రత్నం, కఠారి రామకృష్ణ, పాతపాటి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.


పెద కాపవరంలో విగ్రహాలను ఆవిష్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ నర్సింహరాజు

రైల్వే ప్రైవేటీకరణను ఆపాలి

ఆకివీడు: రైల్వే ప్రైవేటీకరణను సీఐటీయూ, సీపీఎం నాయకులు తీవ్రంగా ఖండించారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద గురువారం ధర్నా చేసి, ప్లాట్‌ఫామ్‌పై కరపత్రాలు పంపిణీ చేశారు. సీఐటీయూ, సీపీఎం నాయకులు కె.తవిటినాయుడు, బి.సత్యనారాయణ మాట్లాడుతూ రైల్వేల ప్రైవేటీకరణతో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకావశం ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. రైల్వే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. 75 ఏళ్ల దేశ చరిత్రలో రైల్వే శాఖ అంచెలంచెలుగా అభివృద్ధి చెందిందన్నారు. లక్షల కోట్లు విలువైన రైల్వే ఆస్తులు ప్రైవేటు పరమవుతాయన్నారు. ఆక్రమణలు, అన్యాక్రాంతాలకు గురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా రైల్వే ఆధునిక వసతులు, రైళ్లు పట్టాలు ఎక్కుతుంటే మన దేశంలో కూ..చుక్, చుక్ రైళ్లే నడుస్తున్నాయని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో నాయకులు పెంకి అప్పారావు, బి.వర్మ, బొడ్డుపల్లి రాంబాబు, గోపిశెట్టి రాంబాబు, గండేటి ఈశ్వరరావు, రౌతు రామ ప్రసాద్, శ్రీను, ఎస్కే వలీ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటీకరణ విధానాలు ప్రజలకు చేటు

భీమవరం: ప్రభుత్వ రంగ సంస్థలను విక్రయించడంలో కేంద్ర ప్రభుత్వం ముందంజలో ఉందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జెఎన్‌వీ గోపాలన్ ఆందోళన వ్యక్తం చేశారు. సీఐటీయూ ఆధ్వర్యాన గురువారం స్థానిక టౌన్ రైల్వే స్టేషన్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. రైల్వే ప్రైవేటీకరణతో ప్రమాదాలు పెరగడంతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను ప్రజలంతా వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బి.వాసుదేవరావు, డి.కళ్యాణి, ఎం.ఆంజనేయులు, ఇంజేటి శ్రీనివాసు, జి.శిరీష్ కుమార్, కలిపిండి సత్యనారాయణ, ఎస్.సత్యనారాయణ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


భీమవరం రైల్వే స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన లారీ

భీమవరం: పట్టణంలోని పాలకొల్లు రోడ్డులో రైల్వే ఓవర్ బ్రిడ్జి చర్చి వద్ద గురువారం విద్యుత్ స్తంభాన్ని లారీ ఢీకొనడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఓవర్ బ్రిడ్జి వద్ద లారీ టర్నింగ్ తిరుగుతున్న సమయంలో అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొనడంతో స్తంభం విరిగిపోయింది. ఎలక్ట్రికల్ సెన్సార్ సిస్టమ్ కారణంగా ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఎటువంటి ప్రమాదం జరగలేదు. లారీ రోడ్డుకు అడ్డంగా ఉండడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. దీంతో ట్రాఫిక్ పోలీసులు స్పందించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

నేడు తాడేపల్లిగూడెంలో మెగా జాబ్‌మేళా

భీమవరం: తాడేపల్లిగూడెంలోని డీఆర్ గోయాంక మహిళా కళాశాలలో శుక్రవారం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) ఆధ్వర్యాన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి ఎ.కృష్ణారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళాలో ముత్తూట్ ఫైనాన్స్, ఇన్నోవ్ సోర్స్, అపోలో ఫార్మసీ, ఎల్ఐసీ, యంగ్ ఇండియా, గ్రీన్ టిక్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు వంటి కంపెనీలు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. వివిధ కంపెనీలలో సుమారు 700 ఉద్యోగావకాశాలు కల్పిస్తారని, 18 నుంచి 40 ఏళ్ల వయస్సు కలిగిన పురుష, మహిళా అభ్యర్థులు అర్హులన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కృష్ణారెడ్డి కోరారు.

ముత్యాలమ్మ ఆలయంలో ధ్వజ స్తంభం ప్రతిష్ఠ

భీమవరం అర్బన్: భీమవరం మండలం దొంగపిండి గ్రామంలో కొలువై యున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ధ్వజ స్తంభం ప్రతిష్ఠ గురువారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మంత్రోచ్ఛరణలతో అగ్ని హోమాలు, అభిషేకాలు నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తిరుమాని గంగా భవాని, సర్పంచ్ బొడ్డు రేవతి, గ్రామ పెద్దలు రేవు రాంబాబు, తిరుమాని ధనంజయరాజు పాల్గొన్నారు.

నేడు అర్తమూరులో 'వై ఏపీ నీడ్స్ జగన్'

ఉండి: మండలంలోని అర్తమూరు గ్రామంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

విశ్వబ్రాహ్మణులుగా నమోదు చేయాలి

భీమవరం అర్బన్: కులగణనలో వడ్రంగం, కమ్మరం, కంచరం, స్వర్ణం, శిల్పం పంచవృత్తిదారులను విశ్వ బ్రాహ్మణులుగా నమోదు చేయాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు నక్కా చైతన్య శ్రీనివాస్ కోరారు. భీమవరం మండలం రాయలం గ్రామంలోని విశ్వ బ్రాహ్మణ కమ్యూనిటీ హాలులో గురువారం జరిగిన ఉమ్మడి జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘ కార్యవర్గ సమావేశంలో ప్రభుత్వం చేపడుతున్న కులగణన విధివిధానాలను వివరిస్తూ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైతన్య శ్రీనివాస్ మాట్లాడుతూ విశ్వ బ్రాహ్మణ సామాజిక వర్గం వడ్రంగం, కమ్మరం, కంచరం, స్వర్ణం, శిల్పం, జ్యోతిష్య పౌరోహిత్యం కుల వృత్తులను కలిగి ఉందన్నారు. ఇంటింటికీ వచ్చే కులగణన సిబ్బంది వృత్తి పేర్లు కాక విశ్వ బ్రాహ్మణ వెనుకబడిన తరగతుల జాబితాలో బిలో సీరియల్ నెం 21 నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి అప్పల భక్తుల శివకేశవరావు (శివశ్రీ), యండపల్లి పాండురంగాచార్యులు, ముంగండ శివగణేష్, చిట్టూరి కనకదుర్గ, కొమ్మోజు విశ్వేశ్వరరావు, అనుపోజు వీరబ్రహ్మం, కొడవళ్లూరి ఈశ్వరరావు, గురజాపు లాల్ బహదూర్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

నేడు అయిభీమవరంలో గడప గడపకు మన ప్రభుత్వం

ఆకివీడు: మండలంలోని అయిభీమవరం గ్రామంలో రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమవుతుందని ఎంపీడీఓ కందుల వాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు హాజరవుతారని, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, వలంటీర్లు పాల్గొనాలని కోరారు.

25న తాత్కాలిక కోర్టు భవనం ప్రారంభం

భీమవరం: భీమవరం పట్టణం శ్రీరాంపురంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక కోర్టు భవనాన్ని ఈనెల 25వ తేదీన హైకోర్టు న్యాయమూర్తి, అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి.కృష్ణ మోహన్, మరో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఏవీ శేషసాయి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు భీమవరం 3వ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి పి.శ్రీ సత్యాదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9 గంటలకు కోర్టు భవనం ప్రారంభోత్సవం ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

ఉపాధి పనులు పారదర్శకంగా చేపట్టాలి

వీరవాసరం: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను పారదర్శకంగా చేపట్టాలని పీడీ ఎస్టీపీ రాజేశ్వరరావు కోరారు. వీరవాసరం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం భీమవరం క్లస్టర్ పరిధిలోని 10 మండలాలకు సంబంధించి సిబ్బందికి ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. నూతనంగా ఏర్పాటు చేసిన క్లార్ట్ యాప్ ద్వారా పనులు నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో ఏపీడీ విజయలక్ష్మి, జిల్లా శిక్షణాధికారి కనకదుర్గ, టెక్నికల్ అసిస్టెంట్ సుధీర్, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు పాల్గొన్నారు.